**ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం, అమరావతి**

**సివిల్ ఇతర అప్పీల్ నం. 439 ఆఫ్ 2022**

**తేదీ: 18-04-2023**

**(గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్ వీ.ఆర్.కె. కృపా సాగర్)**

బీడెల్లి సుజాత మరియు ఇతరులు .....అప్పీలుదారులు

వర్సెస్

గునిశెట్టి పెద్దింట్లు మరియు ఇతరులు .....ప్రతివాదులు

**తీర్పు**

1. ప్రతివాదులు, విచారణ న్యాయంస్థానం ముందు హాజరు కాకపోవడానికి తగిన కారణాన్ని వెల్లడించకపోవడం వలన, X అదనపు జిల్లా జడ్జి, ఓ.ఎస్. నెం. 31 అఫ్ 2014 లో ఐ.ఏ. నెం. 180 అఫ్ 2022 లో వారికి వ్యతికంగా ఉత్తర్వును ఇచ్చిన కారణంగా, ఆ యొక్క ఉత్తర్వు యొక్క ఖచ్చితత్వం ప్రశ్నిస్తూ ఆర్డర్ XLIII రూల్ 1 (డి) క్రింద ఈ కోర్టును ఆశ్రయించారు.

2. విచారణ న్యాయస్థానంలో వాదులు, ఈ యొక్క అప్పీలులో ప్రతివాదులు.

3. ఇరుపక్షాల న్యాయవాదులు వారి వారి వాదనలను వినిపించారు.

4. కేసు యొక్క రికార్డు ను పరిశీలించడం జరిగినది.

5. ఆ పిమ్మట ఈ క్రింది అంశాలు పరిశీలన కోసం ఉద్భవించాయి:

1) అప్పీలుదారులు విచారణ న్యాయస్థానం ముందు వాయిదాకు హాజరుకానందుకు "తగిన కారణమును"వెల్లడించారా?

2) విచారణ న్యాయస్థానం యొక్క ఉత్తర్వులో 'ఫాక్ట్ అఫ్ లా (చట్టం యొక్క వాస్తవాలకు సంభందించి)'కు సంబందించిన లోపాలు ఉన్నాయా?

<u>అంశాల మీద చర్చ</u>:

6. O.S No. 31 అఫ్ 2014 దావా, ముగ్గురు వాదులు, నలుగురు ప్రతివాదుల మీద X అదనపు జిల్లా న్యాయమూర్తి, నర్సాపూర్ ముందు వేయడం జరిగినది. ఈ యొక్క దావా లో, వాదులు, 2వ మరియు 3వ వాదులు దావా భూమి యొక్క యజమానులని ప్రకటన కొరకు, మరియు దావా భూమి లో ఉన్న కట్టడము యొక్క ఒకటో అంతస్థులో కుడి భాగము యొక్క స్వాధీనం రాబట్టుకొనుటకు మరియు పరిహారము కొరకు మరియు ప్రతివాదులు, దావా భూమి పై వాదుల యొక్క స్వాధీనమును జోక్యం చేసుకోకుండా శాశ్వత నిషేదాజ్ఞ కొరకు కోరుకున్నారు. ప్రతివాదులు సమనునుఅందుకున్నారు, వకీలును నియమించుకున్నారు. న్యాయస్థానం ముందు హాజరు అయ్యారు. కొంత కాలంగా లిఖిత పత్రము అందడం కొరకు వాయిదాలు పడినాయి కానీ చివరకు ప్రతివాదులు లిఖిత పత్రమును వేయకపోవడంతో విచారణ న్యాయస్థానం."23.04.2015" నాడు వారిని ఏకపక్షీకరించినది.

7. ఆ పిమ్మట, "21.08.2017"నాడు ప్రతివాదులు ఆర్డర్ IX రూల్ 7 సి.పి.సి క్రింద దరఖాస్తు వేస్తూ, విచారణ న్యాయస్థానాన్ని, ఏకపక్షంగా ఇచ్చిన ఉత్తర్వును త్రోసివేయమని

మరియు లిఖిత పత్రాన్ని అందుకోమని కోరుకున్నారు. విచారణ న్యాయస్థానం, ఆ దరఖాస్తులో కొన్ని అభ్యంతరాలు ఉండటం వలన వాటిని సరిదిద్దుకోమని నిర్దేశిస్తూ దరఖాస్తును మరియు లిఖిత పత్రమును వెనక్కి ఇచ్చారు. అటు తరువాత ప్రతివాదులు ఆ దరఖాస్తును, లిఖిత పత్రముతో పాటు మరల సమర్పించగా, దాని ఖచ్చితత్వాన్ని ప్రశ్నిస్తూ. "04.01.2018" నాడు, దాన్ని మరల వెనక్కి ఇవ్వడం జరిగినది. ఆ తరువాత ప్రతివాదులు ఇటువంటి దరఖాస్తును సమర్పించలేదు మరియు ఈ విషయాన్నీ లిఖిత పత్రములో ప్రస్తావించలేదు. అటు పిమ్మట, విచారణ న్యాయస్థానం, దావాను, ఏకపక్షంగా వింటూ వాయిదాలను ఇస్తూ పి.డబ్ల్యు. 1 - 4 యొక్క సాక్ష్యాన్ని నమోదు చేసింది, వాదులు Exs ఏ 1 - ఏ. 19 ప్రవేశపెట్టారు. ఈ వాయిదాలలో ప్రతివాదులు కానీ వారి న్యాయవాది కానీ పాల్గొనలేదు. వాదుల న్యాయవాది యొక్క వాదనలను విని, వాఙ్మయరూపమైన మరియు దస్తావేజు సాక్ష్యాన్ని పరిశీలించి, విచారణ న్యాయస్థానం, తేదీ:27-03-2019 నాడు దావాను వాదులకు అనుకూలంగా తీర్పునిచ్చి డిక్రీ ఇచ్చారు. ఆ తరువాత, ప్రతివాదులు డిక్రీ లో ఉన్న ఆదేశాలను ఉల్లంఘించడంతో, వాదులు అమలు న్యాయస్థానం ముందు దావా భూమి ని అందజేయమని ఈ.పి నెం. 490 అఫ్ 2019 ను ప్రవేశపెట్టారు. న్యాయస్థాన అధికారులు వారెంటును అమలుపరుచుటకు వెళ్లగా ప్రతివాదులు తీర్పు ఋణగ్రహీత, దావా భూమిని అందచేయుటకు నిరాకరించారు. ప్రతివాదులు, న్యాయస్థాన అధికారి దావా భూమి కి వచ్చినప్పుడే వారికి వ్యతిరేకంగా ఏకపక్ష తీర్పు వచ్చిందని తెలిసిందని తెలుపుతూ ఆ తీర్పును త్రోసివేయమని ఆర్డర్ IX రూల్ 13 సి.పి.సి క్రింద ఐ.ఏ నెం. 180 అఫ్ 2022 ను ప్రవేశ పెట్టారు. వారు అమలు న్యాయస్థానంలో జరుగు చర్యలను నిలిపివేయమని ఈ. ఏ. నెం. 585 అఫ్ 2019 లో కోరగా, ఇరుపైపుల వాదనలను విని, అమలు న్యాయస్థానం అన్ని చర్యలను నిలిపివేసింది. ఐ.ఏ. నెం. 180 అఫ్ 2022 లో వాదుల కౌంటర్ ను అందుకొని,

ఇరువైపుల వాదనలు విని, విచారణ న్యాయస్థానం ఫిర్యాదును కొట్టివేసింది. ఆ యొక్క ఉత్తర్వుకు వ్యతిరేకముగా ఈ సివిల్ ఇతర అప్పీల్ ను నమోదు చేసారు.

8. రికార్డులో వాస్తవాల విశ్లేషణకు ముందు, "ఆర్డర్ IX రూల్ 13"ను పరిశీలించడం ఉత్తమం.

> "13. ప్రతివాది పై ఇచ్చిన ఏకపక్షీయ డిక్రీని ప్రక్కన పెట్టడము/ రద్దు ప్రరచడము: ప్రతివాదిపై ఏకపక్షీయంగా డిక్రీ ఇచ్చినట్టు ఏ కేసులోనైనను, డిక్రీ ని ఇచ్చినట్టి న్యాయస్థానికి దానిని త్రోసివేయు ఉత్తర్వు కొరకై అతడు దరఖాస్తు చేయవచ్చును; అతడు సమను తగురీతిగా తామీలు కాలేదనిగాని, దావా వాయిదాకు పిలువబడినప్పుడు తగినంతగ ఏదేని కారణం వలన. హాజరు కాలేకపోయినానని గాని న్యాయస్థానమును తృప్తి పరిచినచో, ఖర్చులను న్యాయస్థానంలో చెల్లించుటకుగాని, ఇతర విధంగా గాని, న్యాయస్థానం తాను సబబని తలచు నిబంధనలపై అతనిపైగల డిక్రీ ని త్రోసివేయు ఉత్తర్వును దావా ముందుకు సాగుటకు తేదిని నియతము చేయవలెను.
>
> అయితే డిక్రీ ఇట్టి ప్రతివాది విషయమున మాత్రమే త్రోసివేయజాలని స్వభావంగలదైనయెడల దానిని ఇతర ప్రతివాదులందరి విషయమునగాని, వారిలో ఎవరి విషయమున గాని కూడా త్రోసివేయవచ్చును;
>
> అంతేకాక న్యాయస్థానం వాయిదా తేదిని గూర్చి ప్రతివాది ఎరుగు ననియు, హాజరై వాది క్లెయిమ్ కు జవాబునిచ్చుటకు తగినంత గడువు అతనికి కలదనియు,

తృప్తిచెందినచో అది కేవలము సమను తామీలు చేయుటలో క్రమ రాహిత్యము ఉన్నదని ఆధారంపై మాత్రమే ఏకపక్షీయంగా ఇచ్చిన డిక్రీ త్రోసివేయరాదు.

విశదీకరణ: ఈ నియమం క్రింది ఏకపక్షీయంగా ఇచ్చిన డిక్రీ పై అపీలు చేయబడియుండి, అప్పీలుదారు అప్పీలును ఉపసంహరించుకొనిన ఆధారము కానట్టి ఏ ఇతర ఆధారంపైనైనను పరిష్కరించియుండినయెడల, ఆ ఏకపక్షియ డిక్రీ త్రోసివేయవలెనను ఎట్టి దరఖాస్తునుగాని ఈ నియమం క్రింద చేయరాదు. "

9. అందున ఒక ఏకపక్షీయ డిక్రీ ను ప్రక్కన పెట్టడము/ రద్దు ప్రరచడకు కారణాలు ఏమనగా

1. ప్రతివాదులకి సమను తామీలుకాకపోవడం.

2. సమను తామీలు అయినా, దావా వాయిదాకు పిలువబడినపుడు తగినంత ఏదేని కారణం వలన హాజరుకాలేకపోవడం. ఆ వాస్తవాలు కోర్టుకు సరైన కారణాన్ని అందిస్తే, అప్పుడు అది తగినంత కారణం అంటారు.

10. ఈ రెండు కారణాలపైననే ఏకపక్ష డిక్రీ ను త్రోసివేయవచ్చును. ఈ కేసులో ప్రతివాదులు/ అప్పీలుదారులకు సమను తామీలు అయినది మరియు వారు కోర్టు ముందు హాజరు అయ్యారు. అందుమూలంగా ఈ నియమం ఈ కేసుకు వర్తించదు. అప్పీలుదారులు వారు వాయిదాకి హాజరు అవకపోవటానికి సరిపడా కారణం ఉందని వెల్లడించారు.

11. గౌరవప్రదానమైన భారత ఉన్నత న్యాయస్థానం జె.పి శ్రీవాస్తవ vs. ఆర్.కే రైజాద[1]అను ఇచ్చిన తీర్పుతో కేసు లో ఇచ్చిన తీర్పులో రేషియో ఏమనగా:

"7 ఆర్డర్ IX రూల్ 13 క్రింద ప్రతివాదికి వ్యతిరేకంగా ఇచ్చిన ఏకపక్ష డిక్రీ ని కోర్టు ఎప్పుడు త్రోసిపేస్తారంటే, సమను తగురీతిగా తామీలు కాలేదనిగాని లేక దావా విచారణకు పిలువబడినపుడు "తగిన కారణం"వలన ప్రతివాది హాజరుకాలేకపోయినందుకుగాని, విచారణకు పిలిచినపుడు హాజరుకాకపోవడానికి "తగిన కారణము"చూపిస్తే తప్పిచ్చి కోర్టు కి ఏకపక్ష డిక్రీని పక్కన పెట్టె అధికారం లేదు. కోర్టు ఇరుపక్షాలు సంపూర్ణంగా న్యాయం చేయడానికి ముఖ్యంగా ఎప్పుడైతే తప్పు చేసిన పక్షం నిర్లక్ష్యంగా కానీ నిష్క్రయంగా కానీ చేయలేనపుడు "తగిన కారణం వలన హాజరుకాలేకపోయారు"అనే పదాలను ఉదారంగా అర్థం చేసుకోవాలి. ఆర్డర్ IX రూల్ 13 లో ఉన్న తగిన కారణం అనే పదాలను సులభంగా అర్థం చేస్కోవాలికాని కఠినమైన మార్గదర్శకాలను నిర్దేశించకూడదు. కోర్టులకు తగిన కారణము అవునా, కాదా అని నిర్ణయించడానికి విస్తృత విచక్షణ ఉంది. <u>హాజరుకాకపోవడానికి తగిన కారణం ఉందా లేదా అనేది ఆ రోజుకు సంబంధించినదే</u> కానీ ఆ రోజుకు ముందు జరిగిన సంఘటనలను పరిగణించవలసిన అవసరం లేదు. ఒకవేళ ప్రతివాది ఏకపక్ష విచారణకు హాజరుకాకపోవడానికి "తగిన కారణము"చూపించినపుడు అతని పూర్వ నిర్లక్ష్యానికి అతన్ని దండించరాదు. ఒకవేళ ప్రతివాది వెంటనే చట్టబద్ధమైన కాలంలో

-----------------------

1. (2000) 3 SCC 54

కోర్టును సమీపించాడంటే కోర్టు తన విచక్షణను అతనికి అనుకూలంగానే వాడుతుంది కాకపోతే ప్రతివాది హాజరుకాకపోవడానికి కారణం దురుద్దేశం లేదా ఉద్దేశపూర్వంగా ఉండకూడదు. ఎందుకంటే ఒక పక్షం రాకపోవడానికి మరొక పక్షానికి తగినంత పరిహారాన్ని ఇచ్చి లిస్ (కేసు) ని దాని యోగ్యతమీద నిర్ణయించవచ్చు.

12. భారత అత్యున్నత న్యాయస్థానం "తగిన కారణం" గురించి వివరిస్తూ పరిమల్ vs. వీణ[2]అను కేసు లో, "తగిన కారణం"అంటే పార్టీ నిర్లక్ష్యంగా నడుచుకోకపోవడం లేదా బోనా ఫీడ్ గ ప్రవర్తించడం అని తెలిపింది. కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులు దృష్ట్యా, పార్టీ శ్రద్ధపూర్వకంగా లేక "నిష్క్రియగా"నడుచుకోలేదని తెలుస్తుంది.

13. అందు కారణంగా, పై తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, పార్టీకి మళ్ళీ వాదించుకోటానికి రెండవ

అవకాశం వచ్చింది. ఈ కేసు లో ప్రతివాదులకు వ్యతిరేకంగా ఏకపక్ష డిక్రీ వచ్చింది. దాన్ని తోసివేయమని ప్రతివాదులు కోరారు.

14. మొదటి అప్పీలుదారుడు/ మొదటి ఫిర్యాదుదారుడు/ మొదటి ప్రతివాది ఇతర ప్రతివాదుల/అప్పీలుదారుల తరపున అఫిడవిట్ ను ప్రవేశపెట్టారు. ఈ అఫిడవిట్ లో దావా వేసిన విషయం, వారు హాజరైన విషయం, వారు లిఖిత పత్రాన్ని ఇవ్వడానికి చేసిన ప్రయత్నాల విషయం, దరఖాస్తు వెనక్కి ఇచ్చిన విషయాలని తెలిపారు. మరల, కోర్టు అధికారులు అమలు ప్రొసీడింగ్స్ లో దావా భూమిని అందచేయమని వచ్చినంతవరకు అప్పీలుదారులు దావా ఇంకా నిలవుందని అనుకున్నారని తెలిపారు. ఇవి ఈ కేసు లో ఉన్న అతికీలకమైన విషయాలు. అఫిడవిట్ లో, ఇది

పోగా, వారు కావాలని చేయలేదని, కేసు ఇంకా నిలవుందని అనుకోడం వలన వారు వకీలును కూడా కలవలేదని తెలిపారు. కోర్ట్ అధికారి వచ్చాకనే వారు వకీలును కలిసి ఏకపక్ష డిక్రీ ను పక్కన

-----------------------------

2.(2011) 3 SCC 545

పెట్టమని ఫిర్యాదును ప్రవేశపెట్టారని తెలిపారు. ఏకపక్ష డిక్రీ 27-03-2019 నాడు ఇచ్చారని మరియు ఆర్డర్ IX రూల్ 13 యొక్క ఫిర్యాదు 30 రోజుల్లో ప్రవేశపెట్టాలని కానీ వారు పెట్టలేకపోయారని మరియు ఆ క్రమములో 206 రోజులు ఆలస్యం/ జాప్యం అయిందని మరియు జాప్యాన్ని మన్నించడానికి మరియు ఏకపక్ష డిక్రీ ను పక్కనపెట్టడానికి ఒకే కారణం ఉన్నందువలన ఒకే దరఖాస్తు పెట్టారని తెలిపారు.

15. ఈ దరఖాస్తు వ్యతికరేకంగా, వాదులు, ఫిర్యాదులో మరియు అఫిడవిట్ లో ఉన్న వివరాల యొక్క సత్యాన్ని ప్రశ్నిస్తూ, ప్రతివాదులకు డిక్రీ ఇచ్చిన రోజున అది ఏకపక్షంగా వచ్చిందని కచ్చితంగా తెలుసని అయినా కూడా దరఖాస్తు వేయడానికి అంత ఆలస్యం చేసినందుకు సరైన కారణాలు చూపించలేదని అందుకు ఆ దరఖాస్తు వేదించుటకే వేసిందని అందుకు అది నిర్వహించదగినది కాదని తెలిపారు.

16. విచారణ న్యాయస్థానం విపులంగా ఈ వాదనలను విని, పై తెలిపిన ప్రెసిడెంట్స్ ను అనుసరించి, ప్రతివాదులకు/అప్పీలుదారులకు దావా నిలువ లేదని, ఏకపక్ష డిక్రీ వచ్చిందని, పూర్తి సమాచారం ఉందని అయినా కూడా వారు ఎటువంటి చర్య తీసుకోలేదని, తగిన కారణాన్ని చూపించలేదని నిర్ణయించింది. చివరకు, ఆ దరఖాస్తును కొట్టివేసింది.

17. ఈ సివిల్ ఇతర అప్పీలులో, అప్పీలుదారుల యొక్క వకీలు, వారి స్థిరచరాస్తిలో వారిహక్కులకు భంగం కలుగుతుందని అందుకు దావాలో వాదించడానికి వారికొక అవకాశాన్ని ఇవ్వాలని మరియు వారు ఆర్డర్ IX రూల్ 7 క్రింద ప్రవేశ పెట్టిన దరఖాస్తు విశ్వసనీయమై మరియు దానితో పాటు వేసిన లిఖితపత్రాన్ని చూస్తే వారి నివేదన

విశ్వసనీయమైనదని తెలుస్తుందని, విచారణ న్యాయస్థానం ఉదారంగా ఉండకుండా తప్పుగా ఆ దరఖాస్తును కొట్టివేసింది తెలిపారు.

18. దీనికి వ్యతిరేకంగా ఉత్తరవాదుల/వాదుల న్యాయవాది, ఈ దావా 2014 నాటిదని, 9 సంవత్సరాలు గడిచిన దీని ముగింపు లేదని తెలిపారు. అపీలుదారులు దావా విచారణకు రాకపోవడానికి తగిన కారణాన్ని ఏ విధంగా కూడా చూపించలేదని అందుకు విచారణ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వు సరైనదని, దాని లో అందుకే ఏ జోక్యం చేసుకోవద్దని నివేదించారు.

19. ఇరువైపున వాదులను విన్న తరువాత, కేసులో ఉన్న సాక్ష్యాన్ని పరిశీలించాక ఈ కోర్ట్ ఈ విధముగా పేర్కొన్నది:

అప్పీలుదారులు విచారణ న్యాయస్థానం ఏకపక్షంగా ఇచ్చిన డిక్రీ ను పక్కన పెట్టమని వేసిన దరఖాస్తులో అన్ని విషయాలు తెలపలేదు. దావా 2008 లో వేయడం జరిగినది. ప్రతివాదులు హాజరు కూడా అయ్యారు. కానీ వారు లిఖిత పత్రాన్ని వేయకపోవడం వల్ల విచారణ న్యాయస్థానం ఏకపక్షంగా కేసును విని దానిలో ప్రతివాదులను/అప్పీలుదారులను ఏకపక్షీయం చేసింది. అందు కారణంగా, ఆ రోజు నుంచి ఏకపక్ష ప్రొసీడింగ్స్ మొదలయ్యాయి. చాల రోజుల తరువాత కేసు విచారణకు ఒచ్చినపుడు 4 సాక్ష్యులను పరిశీలించారు మరియు ఎన్నో డాకుమెంట్స్ ను సేకరించారు. ఏకపక్ష డిక్రీ ని పక్కన పెట్టమని పెట్టిన దరఖాస్తు ఏకపక్షీయించిన వాయిదా తరువాయి వాయిదా ఏది అని తెలపలేదు మరియు వారు తదుపరి వాయిదాలకు కోర్టు కు రాకపోవడనికి కూడా ఏదైనా కారణం గురించి ఏ సమాచారం ఇవ్వలేదు.

20.	అది కాకుండా వారి అఫిడవిట్ లో వారు 2017 మరియు 2018 లో కోర్టు ముందు ఇచ్చిన ఏకపక్ష ఉత్తర్వును తోసిపేయడానికి, లిఖిత పత్రాన్ని అందచేయటానికి ప్రయత్నం చేసారని తెలిపారు. కానీ తేదీ:04-01-2018 నుంచి అనగా, ఏకపక్ష ఉత్తర్వును తోసిపేయమని మరియు లిఖిత పత్రాన్ని అందుకోమని పెట్టిన దరఖాస్తుని వెనక్కి ఇచ్చిన రోజునుంచీ అప్పీలుదారులు కానీ లేక వారి న్యాయవాది కానీ కోర్ట్ కు హాజరు అవడానికి ప్రయత్నము చేసినట్టు తెలపలేదు. అది కాకుండా, వాళ్లు దావా పెండింగ్ ఉందని అనుకున్నారని, కేవలం అమలు ప్రొసీడింగ్స్ మొదలుపెట్టినప్పుడే ఏకపక్షమైందని తెలిసినదని తెలిపారు. దీని బట్టి తెలుస్తుందేమిటంటే అప్పీలుదారులు ప్రతివాదులుగా ఉన్నపుడు తేదీ:23-04-2015 నుంచి డిక్రీ వచ్చిన తేదీ అంటే 27-03-2019 వరకు హాజరు అయ్యే అవకాశం ఉన్నా కూడా పాల్గొనలేదు. ఎన్నో వాయిదాలకు హాజరుకాకపోవడానికి ఏ రకమైన కారణాలను వారు కనపరచలేదు. ఆర్డర్ IX రూల్ 13 ప్రకారం ప్రతివాదులు/అప్పీలుదారులు విచారణలో పాల్గొనకపోవడానికి తగిన కారణం చూపించాలి. కానీ దరఖాస్తులో ఈ కారణాల గురించి ఏమి తెలపలేదు. అందు కారణంగా, ఆర్డర్ IX రూల్ 13 ప్రకారం ఇచ్చిన ఏకపక్ష డిక్రీని పక్కన పెట్టడానికి ఏ కారణమూ చూపించలేదు.

21.	అది కాకుండా వాళ్లు కోర్ట్ కు 206 రోజుల తరువాత వచ్చారు. అఫిడవిట్ లో కూడా కోర్టు అధికారి వారిని ఎపుడు కలిసారో వారికి డిక్రీ అమలు గురించి ఎప్పుడు చెప్పారో తెలపలేదు. అఫిడవిట్ లో కేవలం దావా పెండింగ్ ఉందని అప్పీలుదారులు వారి న్యాయవాదిని కలవలేదని తెలిపారు. దీని బట్టి అర్ధమయ్యేది ఏమిటంటే అప్పీలుదారులు అన్ని తెలిసికూడా "నిష్క్రియగా ఉన్నారని"తెలుస్తుంది. ఇలా పట్టించుకోకపోవడం, "నిష్క్రియగా ఉండటం", గౌరవనీయమైన భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన పరిమల్ కేసు (సుప్రా 2) పరంగా చూసినట్లయితే దరఖాస్తును కొట్టివేయడానికి ఇది సరైన కారణం.

విచారణ కోర్ట్ ఇచ్చిన ఉత్తర్వు  ప్రకారం అప్పీలుదారులకు వాస్తవాల గురించి పూర్తి అవగాహన ఉన్నా ఎంతో సమయాన్ని వృధా చేసారు మరియు ఇంత  ఆలస్యం చేసినందుకు ఎటువంటి కారణం కూడా చూపించలేదు. విచారణ న్యాయస్థానం ఇచ్చిన ఈ పరిశీలన సరైనదే.

22. పైన చెప్పిన పరిస్థితులలో, ఇందు మూలంగా తెలిపేదేమంటే, అప్పీలుదారులు విచారణ కోర్టు ముందు హాజరుకానందుకు తగిన కారణము తెలపలేదు, వారు లేకపోవడానికి తగిన కారణాన్ని తెలపడంతో సంపూర్ణంగా విఫలమయ్యారు మరియు విచారణ కోర్ట్ ముందు దరఖాస్తు ప్రవేశపెట్టడానికి 206 రోజుల ఆలస్యానికి కూడా సరైన కారణము చూపలేదు. అందు కారణంగా విచారణ కోర్ట్ ఇచ్చిన ఉత్తర్వు వాస్తవాల ప్రకారంగా మరియు చట్ట ప్రకారంగా సరైనది. అందు కారణంగా విచారణ కోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులో ఎటువంటి జోక్యం అనవసరం. ఈ రెండు విషయాలు కూడా అప్పీలుదారుకి వ్యతిరేకంగానే నిర్ణయించబడినాయి.

23. ఇందు కారణంగా, ఈ సివిల్ ఇతర అపీలు కొట్టివేయడమైంది. ఖర్చులకి సంబంధించి ఏ ఉత్తర్వు జారీచేయలేదు. తదుపరి, ఇతర పెండింగ్ దరఖాస్తులు ఏమైనా ఉంటే అవి మూసివేయబడ్డాయి.

- - -